PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 21-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 197 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు



ఢిల్లీ: దత్తత తీసుకునే తల్లులకు మెటర్నిటీ సెలవుల విషయంలో ఉన్న ఆంక్షలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో దేశంలో పితృత్వ సెలవులను ఒక సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తిస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు: వరుణ్ గాంధీ ప్రశంసలు



ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం

"దేశ ప్రయోజనాల దృష్ట్యా బీజేపీలో చేరడమే సరైన నిర్ణయమని భావిస్తున్నాను"

ఢిల్లీ: బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశానికి, దేశ ప్రజలకు మోదీయే నిజమైనసంరక్షకుడు అని ఆయన అభివర్ణించారు. ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్,

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్



- ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు
- మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా?
- పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగింది

## జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు ఇలా అన్నారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచన

పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు



హైదరాబాద్: జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు.

## 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

- నేడు,గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ
- 20న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్
- 23 నుంచి 30వ తేదీ వరకు పద్దులపై చర్చ
- మూడు పండుగలు, రెండు ఆదివారాల్లో సభకు సెలవులు?



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నెల 20న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ఆయా ప్రాతిపాదనలపై చర్చిస్తారు. అలాగే ఈ నెల 30న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చించి ఆమోదించాలని సర్కారు ప్రతిపాదించింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన ఆయన చాంబర్‌లో శాసనసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరిగింది. ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, విప్ కేపీ వివేకానంద్, బీజేపీ నుంచి మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం నుంచి కౌసర్ అలీ, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. శాసనసభ కార్యదర్శి ఆర్.తిరుపతిరెడ్డి కూడా హాజరయ్యారు. ఈ భేటీలో సర్కారు సమావేశాల ఎజెండాను ప్రతిపాదించింది.

షెడ్యూల్ ఇలా..

బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చిస్తారు. ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం ప్రకటించి 20న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం ప్రకటించి 23 నుంచి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చిస్తారు. 26న శ్రీరామనవమి పండుగ సందర్భంగా సభకు విరామం ఉంటుంది. 27 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు కొనసాగించి బడ్జెట్ పద్దులతో పాటు ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదిస్తారు. అనంతరం బడ్జెట్ సమావేశాలను వాయిదా వేసేలా ప్రభుత్వం షెడ్యూలును ప్రతిపాదించింది. ఈ మేరకు బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు.

31 వరకు నిర్వహించాలి: హరీశ్‌రావు

'ఈ నెల 30 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని బీఏసీలో ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే రెండు ఆదివారాలు, మూడు పండుగలు ఉండటంతో 31వ తేదీ వరకు సమావేశాలు జరపడంతో పాటు ఉదయం 9 గంటలకే సభ ప్రారంభించాలని కోరాం. ఆదివారాలు కూడా సభ నడిపి పనిదినాలు పెంచాలని అడిగాం'అని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. బీఏసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. హౌస్ కమిటీల ఏర్పాటులో ఆలస్యం, ప్రశ్నోత్తరాలు లేకపోవడం, జీరో అవర్ తదితర అంశాలను స్పీకర్ వద్ద ప్రస్తావించాం.

## మమతకు అగ్నిపరీక్షగా అసెంబ్లీ ఎన్నికలు

- తృణమూల్‌కు కీలక ప్రచారాస్త్రంగా 'సర్'
- పలుచోట్ల ఓటుబ్యాంకుకు గండి పడే చాన్స్
- భయపెడుతున్న ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి
- హిందూత్వ, మోదీ కరిష్మాపై బీజేపీ ఆశలు
- ఉనికి చాటుకోవాల్సిన స్థితిలో లెఫ్ట్, కాంగ్రెస్

ఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరు మరోసారి దేశమంతటి దృష్టినీ ఆకర్షిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితులు ఒకరకంగా చెప్పాలంటే 'సర్'కు ముందు, తర్వాత అన్నట్టుగా పరిణమించాయి. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియకు ముందు వరకూ సీఎం మమతా బెనర్జీయే రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా వెలుగొందారు. కానీ ఓటర్ల జాబితా సవరణతో అధికార తృణమూల్ పార్టీ ఓటు బ్యాంకు భారీగా ప్రభావితమైనట్టు కన్పిస్తోంది. దాంతో ఈ ఎన్నికల్లో



'సర్'ప్రక్రియనే ప్రధాన ప్రచారాంశంగా చేసుకోవాలని దీదీ నిర్ణయించారు! 'సర్'సాకుతో బెంగాలీల అస్తిత్వంపైనే దెబ్బ కొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారంటూ దుయ్యబడుతున్నారు. దాంతో సర్ ప్రక్రియ బెంగాల్ రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసేలా కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఇతర అంశాలు,

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లు



## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక



ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు

"ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి

యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారు

హైదరాబాద్: "మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని

## ప్రజలను పార్టీలుగా చూడొద్దు ప్రభుత్వాలపై వైఎస్ షర్మిల ఫైర్



- ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు
- నాయకులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని, ప్రజల్లో మార్పు రావాలని ఆమె పిలుపు
- ఇది సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు

## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్



- తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేట
- వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది
- మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు
- దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం

తాడేపల్లి : గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు,

## ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీని గంటల వ్యవధిలోనే నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



- తమ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది
- ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- గౌరవ వేతనం బకాయిల కోసం రూ.45 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా



- తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు
- మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం
- ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటాం
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దు

# ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి**
**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- యాసంగి సీజన్ కొనుగోళ్లపై అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం**



మేకార్తి దినపత్రిక ,మార్చి - 20
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధులు యాసంగి సీజన్ (2025-26) ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ధాన్యం సేకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గన్ని సంచుల లభ్యతపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 4,00,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచవేశారని, దాదాపు 2,70,000 నుంచి 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఐకేపీ 159, పీఏసీ ఎస్ 73, డీసీఎంఎస్ 1, మెప్మా ఆధ్వర్యంలో 7 మొత్తం 240 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. టార్పాలిన్లు 5,839, తేమ యంత్రాలు 507, ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్ 700, ప్యాడీ క్లీనర్లు 606, డిజిటల్ గ్రైన్ క్యాలివర్స్ 270, హస్క్ రిమూవర్ 270, డ్రైయర్లు 2 అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు త్వరలో పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.వరి కోతలకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, నీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర, రైతులకు సూచనలు చేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పంట కోతలకు అనుగుణంగా టోకెన్లు ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అకాల వర్షాల వివరాలు ఈ సారి వాతావరణ శాఖ నుంచి ఎప్పటికప్పుడు ఇస్తామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్లైన్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలని, లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

**సీఎంఆర్ ఇవ్వాలి**

రైస్ మిల్లర్లు సీఎంఆర్ గడువులోగా అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యానికి బ్యాంక్ గ్యారంటీలు అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యం దించుకునేందుకు హమాలీలను నియమించాలని, ఎక్కడా ఇబ్బంది లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీఆర్డీఓ గీత, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ, మెప్మా అధికారులు, పీఏసీఎస్ బాధ్యులు, లారీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ -మిశ్రమ బడ్జెట్: సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



మేకార్తి దినపత్రిక మార్చి 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అసంతృప్తి వ్యక్తపరిచారు.ఈ బడ్జెట్ మిశ్రమ బడ్జెట్ అని, ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు లేవని, ముఖ్యంగా పెన్షన్లు రెట్టింపు చేయలేదని, గీత కార్మికులు, యాదవులు, ముదిరాజులు, చేనేత కార్మికులు వంటి వృత్తి సంఘాలకు బడ్జెట్లో ప్రస్తావన లేదని పేర్కొన్నారు.విద్యకు 20% డిమాండ్ చేస్తుంటే 8% మాత్రమే కేటాయించారని, ఆరోగ్యానికి 4% మాత్రమే కేటాయించారని తెలిపారు..నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, నైపుణ్యాభివృద్ధిలో ఈ బడ్జెట్ దిశా నిర్దేశం చేయలేకపోయిందని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల భర్తీపై స్పష్టత లోపించింది.నిరుద్యోగ భృతి పై ఒక్క మాట లేదు బడ్జెట్ కేవలం అసెంబ్లీ ప్రసంగాలకి పరిమితం కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడేలా ఉండాలని కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తరపున కోరుతున్నాను

# గంభీరావుపేటలో ఘనంగా ఉగాది వేడుకలు





మేకార్తి దినపత్రిక మార్చి 20 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంజిరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామ స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ అధ్యక్షతన ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు, గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ. పంచాంగం నిర్వహించి, రాశి ఫలాలు తెలిపారు, ఆలయ చైర్మన్ మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరం మీ జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఉగాది పచ్చడిలోని రుచుల మాదిరిగా మీ జీవితం కూడా అన్ని రకాల అనుభూతులతో విజయాలతో ఉండాలని అన్నారు ఈ కొత్త ఏడాది మీరు వేసే ప్రతి అడుగు విజయం వైపు కావాలని ఆశయాలు నెరవేరాలని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు, తదనంతరం రామాలయం చుట్టూ, టాక్టర్లు బండతో ఆటోలతో తిరుగుతూ మొక్కులు చెల్లించుకున్నారు

# పేద ముస్లిం కుటుంబాలకు రేషన్ కిట్ల పంపిణీ

**- సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో.**




మేకార్తి దినపత్రిక మార్చి 20
గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సిద్దిపేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద మరియు అర్హులైన కుటుంబాలకు రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సుమారు 100 పేద కుటుంబాలకు రేషన్ కిట్లు అందజేశారు ఈ కార్యక్రమం స్థానిక ముస్లిం ఫంక్షన్ హాల్లో ఫౌండేషన్ కన్వీనర్ మహమ్మద్ లాయిక్ ముహియుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ అలీ, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అస్లమ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ జుబేర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీదుద్దీన్ ఖాలిద్, జామియా మస్జిద్ మాజీ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసఫ్ అలీ సాదత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ లాయిక్ ముహియుద్దీన్ మాట్లాడుతూ, సిద్దిపేట్ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా రమజాన్ నెలలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పేదలకు సహాయం చేస్తోందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం మరియు వారి ముఖాల్లో ఆనందం తీసుకురావడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఫౌండేషన్ స్థాపకుడు సాదత్ నజీర్కు ప్రార్థనలు చేయాలని ఆయన అర్హులైన వారికి విజ్ఞప్తి చేశారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సిద్దిపేట్ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, ముఖ్యంగా స్థాపకుడు సాదత్ నజీర్ మరియు బాధ్యత వహిస్తున్న మహమ్మద్ అజీమ్లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమం ముగింపులో అర్హులైన వారికి గౌరవప్రదంగా రేషన్ కిట్లు పంపిణీ చేయబడగా, లబ్ధిదారులు ఆనందం మరియు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వహణలో మహమ్మద్ షుఐబ్ వసీం, నియాజ్ అల్ ముస్తఫా, షెహ్బాజ్ ఫారిఫ్ తదితరులు కీలక పాత్ర పోషించారు.

# అయ్యో బాబోయ్ గ్యాస్ అయిపోయింది ఎలా

**- వినియోగదారులకు తప్పని గ్యాస్ తిప్పలు**

మేకార్తి దినపత్రిక, మార్చి 20 ముస్తాబాద్




రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని ఇండియన్ వంట గ్యాస్ సిలిండర్ కొరత రోజు రోజుకు ఎక్కువ అవుతున్నది. దీంతో వినియోగదారులు ఒక్కసారిగా ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ అయిన సరోజన గ్యాస్ ఏజెన్సీ వద్ద మండలంలోని పలు గ్రామాల వినియోగదారులు క్యూలైన్లో నిలబడుతూ నానా తిప్పలు పడుతున్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చిన వారికి కనీసం గ్యాస్ ఏజెన్సీ వద్ద మంచినీళ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ బుకింగ్ చేస్తే బుకింగ్ అవుతలేదు అంటూ ఇంకా ఎన్ని రోజులు ఈ తిప్పలని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ మాత్రం గ్యాస్ అందుబాటులో ఉందని అందరికీ సప్లై అవుతుందని చెబుతున్నారు. కానీ ఇక్కడ చూస్తే వంట గ్యాస్ సిలిండర్లు ఇవ్వక పోవడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ముస్తాబాద్ మండలం పై దృష్టి పెట్టి నియోగదారులందరికి గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వివిధ గ్రామాల నాయకులు వినియోగదారులు కోరుతున్నారు.

# గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకున్న చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన





**- మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ,**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 20 రాజన్న సిరిసిల్ల ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన గారి అధ్యక్షతన గంగిరెద్దుల కాలనీని చైల్డ్ ఫ్రెండ్లీ కాలనీగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు ప్రారంభించబడినవి.ఈ కార్యక్రమంలో భాగంగా, శ్రీమతి మర్రిపల్లి చందన గారు గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకుని, కాలనీలోని పిల్లలకు మెరుగైన విద్య, ఆరోగ్యం మరియు రక్షణ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం మరియు భిక్షాటన నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి, ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.అదనంగా, కాలనీలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని బలోపేతం చేసి, పిల్లల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాలనీవాసులతో సమావేశమై పిల్లల విద్యా స్థితిగతులు మరియు ఆధార్ నమోదు పై సమీక్ష నిర్వహించారు. ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.ఇక రుద్రంగి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం మరియు శిశు సంరక్షణపై సమీక్ష నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు చేశారు.అలాగే రుద్రంగి మండలంలోని మానలా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి, మౌలిక వసతులు మరియు తాగునీటి సరఫరా పై ఆరా తీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.కేజీబీవీ స్కూల్, రుద్రంగి సందర్శించి, విద్యార్థుల భోజన సదుపాయాలు మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనుగుల గ్రామ సర్పంచ్ బి. లావణ్య, ఉపసర్పంచ్ ఎస్. స్వామి, జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, చందుర్తి మండల ఎంపీడీవో శ్రీమతి రాధా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, హైస్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కె. ముఖేష్, కేజీబీవీ ఎస్.వో, రుద్రంగి, అంగన్వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల పంపిణీ



మేకార్తి దినపత్రిక మార్చి 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట 37 వ వార్డులోని పట్టణ కౌన్సిలర్ సాకి బాలలక్ష్మి ఆనంద్ కలిసి ముస్లిం సోదరులకు 30 మందికి ప్రతి కుటుంబానికి 26 కిలోల బియ్యం బస్తాలు పంపిణీ చేయడం జరిగింది . ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ మతాలకు అతీతంగా కలిసి ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గుజ్జరి రాందాస్ ,డీసీ నర్సింలు,తాండ నవీన్, ఎస్సీ సేల్ టౌన్ ప్రెసిడెంట్ బయ్యారం యాదగిరి,కాటం కిషన్,తదితరులుపాల్గొన్నారు.

# 30 వేల రూపాయలు మరియు 100 కేజీల బియ్యం అందజేత.

మేకార్తి దినపత్రిక మార్చి 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఎస్ ఎస్ సి1999-2000 బ్యాచ్ కి చెందిన మా చిన్ననాటి మిత్రుడు ఖాతా నాగరాజు ఇటీవల మరణించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఎస్ సి బ్యాచ్ మిత్రులందరూ కలసి మాకు తోచిన సహాయము మిత్రుడికి యొక్క కుటుంబానికి 100 కిలోల బియ్యం 30000 రూపాయలు అందజేయడం జరిగినది. చిన్ననాటి మిత్రులు ఎస్ఎస్ సి 1999 -2000 బ్యాచ్ చేర్యాల.

# ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ లో మొదటి వరుసలో నిలుస్తున్న కొక్కు బాలమల్లు

మేకార్తి దినపత్రిక మార్చి 20 గంభీరావుపేట మండల రిపోర్ట్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గత నాలుగు సంవత్సరాలుగా శ్రీరామ టాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటి వరుస కొరకు నిర్వహిస్తున్న వేలంపాటలో కొక్కు బాలమల్లు గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వరుస పోటీల్లో ఈ సంవత్సరం కూడా దక్కించుకున్నారు, వారు మాట్లాడుతూ శ్రీ సీతారామస్వామి దేవుని ఆశీస్సులతో నాకు అనుకున్న కోరికలు నెరవేరినందున ఈ వేలంపాటలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా టాక్టర్ మొదటి వరస వేలంపాట దక్కించుకున్నానని ఆ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు,

# శ్రీరామ టాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతి అందజేసిన గణేష్

మేకార్త దినపత్రిక మార్చి 20 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఉగాది పర్వదిన సందర్భంగా శ్రీరామ టాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టాక్టర్ డెకరేషన్ బహుమతుల కార్యక్రమాన్ని నిర్వహించారు అందులో భాగంగా, మొదటి బహుమతి పాటి రాజశేఖర్, టాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా శ్రీను, కోశాధికారి చెల్లాపురం గణేష్ , చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో టాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ -మిశ్రమ బడ్జెట్: సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

మేకార్తి దినపత్రిక మార్చి 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అసంతృప్తి వ్యక్తపరిచారు. ఈ బడ్జెట్ మిశ్రమ బడ్జెట్ అని, ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు లేవని, ముఖ్యంగా పెన్షన్లు రెట్టింపు చేయలేదని, గీత కార్మికులు, యాదవులు, ముదిరాజులు, చేనేత కార్మికులు వంటి వృత్తి సంఘాలకు బడ్జెట్‌లో ప్రస్తావన లేదని పేర్కొన్నారు. విద్యకు 20% డిమాండ్ చేస్తుంటే 8% మాత్రమే కేటాయించారని, ఆరోగ్యానికి 4% మాత్రమే కేటాయించారని తెలిపారు.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, నైపుణ్యాభివృద్ధిలో ఈ బడ్జెట్ దిశా నిర్దేశం చేయలేకపోయిందని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల భర్తీపై స్పష్టత లోపించింది.నిరుద్యోగ భృతి పై ఒక్క మాట లేదు బడ్జెట్ కేవలం అసెంబ్లీ ప్రసంగాలకి పరిమితం కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడేలా ఉండాలని కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తరపున కోరుతున్నాను

# బడుగు బలైన వర్గాల కోసం పోరాడుతున్న ఈటెల..

- ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు.
- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..

మేకార్తి దినపత్రిక హైదరాబాద్:

గత 25 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఈటెల రాజేందర్ నిరంతరం కృషి చేస్తున్నారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. బడుగులకు విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ ఆర్థిక రంగాల్లో రాణించేందుకు తను చేస్తున్న పోరాటం మరువలేనిదని కొనియాడారు. ఎంపీ



ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం షామీర్పేట్ లోని ఎంపీ నివాసంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అనంతోజు బ్రహ్మాచారి, నరసింహ చారి, తాటికొండ శ్రీనివాస్ చారి, నరసింహ చారి, సాయి, సురేష్, రాజ్యలక్ష్మి, ఉపేందర్ రెడ్డి, శర్మలతో గణేష్ చారి వెళ్లి ఈటెల రాజేందర్ ను శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పి కేక్ కట్ చేయించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ ఈటెల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో అన్నం పెట్టించాడని గుర్తించారు. కరోనా సమయంలో మనుషులు కానరాకున్నా హాస్పిటల్లో చుట్టూ తిరుగుతూ కరోనా బారిన పడిన రోగులు అధైర్య పడకుండా తాను ఉన్నానంటూ భరోసా కల్పించి వైద్యం అందించారని తెలిపారు. అందర్నీ కలుపుకొని పోయే ఈటెల రాజేందర్ బీసీ వర్గాలకు ఒక దిక్సూచిగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గణేష్ చారి తో కలిసి పెద్ద ఎత్తున బీసీ సంఘాల నాయకులు బీసీలు భారీగా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

# కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కోసం నూతన విశ్రాంతి గదిని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం:





మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్ మంద జయ ప్రకాష్ రెడ్డి మార్చ్ 20.

పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతత, శారీరక విశ్రాంతి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో రాజీ పడబోమని, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను ఆధునీకరించి, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించడానికి విభాగం కట్టుబడి ఉందని సీపీ తెలిపారు. తగిన విశ్రాంతి పొందిన అధికారులు అత్యవసర సమయాల్లో మరియు ప్రజలకు సేవ చేయడంలో మరింత చురుగ్గా, సమర్థవంతంగా పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ , రూరల్ ఏసీపీ విజయకుమార్ , ట్రాఫిక్ ఏసీపీ వెంకటస్వామి , రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తో పాటు ఎస్సై లు నరేష్ , లక్ష్మా రెడ్డి లతో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కూర సంతోష్ జన్మదిన వేడుకలు..

- గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పనిచేస్తూ

మేకార్తి దినపత్రిక,మార్చ్ 20 ముస్తాబాద్

ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడుతూ వైశ్యదర్శిని, ప్రజాశక్తి, ఈనాడు, విశాలాంధ్ర, ఎస్ ఎస్ కేబుల్, ప్రస్తుతం నవతెలంగాణ దినపత్రికలలో పనిచేస్తూ నిరంతరం బడుగు బలహీన వర్గాల కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి రిపోర్టర్ సంతన్న. తన పుట్టినరోజు సందర్భంగా మండల సీనియర్ జూనియర్ పాత్రికేయులంతా కలిసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.



అనంతరం కేక్ కట్ చేయించి పాత్రికేయులంతా సంతన్నకు శుభాకాంక్షలు తెలిపార. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ పాత్రికేయులు, జర్నలిస్టు ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వానికి అధికారులకు వార్తలు నిజాయితీగా ప్రజల సమస్యల కోసం పోరాడుతానని ఎంతటి వారైనా సరే నిలదీసి ప్రశ్నించే గొంతుకనై ప్రశ్నిస్తాను సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ నిజాలు నిర్భయంగా రాస్తా దమ్ము ధైర్యం తో ముందుకు కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మేకర్తి దినపత్రిక ఎడిటర్ శ్రీనివాస్, ఈనాడు ధర్మపురి, సాక్షి శేఖర్ ,నమస్తే తెలంగాణ బాలరాజు, ఆంధ్రజ్యోతి మైలారం, జనం సాక్షి బాబు, వార్త మహేష్ బాబు, ఆంధ్రప్రభ వెంకటరెడ్డి, ప్రభాత దర్శిని శ్రీనివాస్, వివిధ పత్రికల విలేకరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట శ్రీవాణి హై స్కూల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు సన్మానం





మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇన్చార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మార్చ్ 20

ఈరోజు సిద్దిపేట పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్లో సైన్స్ మరియు గణిత ఒలంపియాడ్ లలో మరియు అబాకస్ నేషనల్ లెవెల్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు సిద్దిపేట మండల విద్యాధికారి రాజా ప్రభాకర్ రెడ్డి గారిచే బహుమతులు మరియు గోల్డ్ మరియు సిల్వర్ మెడల్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజా ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు మరియు మంచి సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు కేవలం చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందుండాలన్నారు అవార్డులు మరింత బాధ్యత పెంచుతాయి అన్నారు మిగతా విద్యార్థులు కూడా బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి శ్రీకాంత్ మరియు ప్రిన్సిపాల్ కే సురేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# మహిళ మేడలో నుండి పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగల అరెస్ట్ రిమాండ్

**- నిందుతుల వద్ద రెండు బంగారు పుస్తెలు(4.4 గ్రాములు),ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఈసందర్బంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు... తేదీ 17-03-2026 రోజు రాత్రి సమయంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయినగర్ లో మేర్గు లత తన ఇంటి వద్ద గేటు బయటకు రాగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎదో అడ్రస్ అడుగుతున్నట్లు నటిస్తూ మెడలోగల బంగారు పుస్తెలు బలవంతంగా తెంపుకొని ద్విచక్ర వాహనంపై పారిపోగా,మేర్గు లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందుతులను సయ్యద్ మౌలాన,మంగురు ప్రకాష్ యాదవ్ లుగా గుర్తించి సాంకేతికత ఆధారంగా నిందుతుల సిరిసిల్ల కు వస్తున్నరన్న సమాచారం మేరకు రడుగు చౌరస్తా వద్ద నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు బంగారు పుస్తెలు(4.4 గ్రాములు),ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లు



స్వాధీనం చేసుకొని నిందుతులను రిమాండుకి ఈరోజు పంపించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఒక్కరు భాద్యతగా స్వీయారక్షణార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,గ్రామాలలో,పట్టణాలలో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా,పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరినారు.

**నిందితుల వివరాలు:**

1. సయ్యద్ మౌలాన తండ్రి: బడే సాబ్, వయస్సు: 22 సం లు.తుర్కశినగర్ కొడిమ్యాల, మండల జగిత్యాల జిల్లా

2. మంగురు ప్రకాష్ యాదవ్, తండ్రి: ధర్మేందర్, వయస్సు: 19 సం లు.వేదిరే గ్రామం, రామడుగు మండల, కరీంనగర్ జిల్లా.

# కాశ గుడిసెల గ్రామంలో ఇఫ్తార్ విందు.

మేకార్తి దినపత్రిక మార్చి 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కాశ గుడిసెల గ్రామంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ పార్టీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇఫ్తార్ విందు ఇచ్చిన జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బూమని బాలరాజు , మాజీ సర్పంచ్ .సమీర్ , అబ్బు , షేక్ ఏక్రమొద్దీన్ . అజ్జు , జంషేద్, కమల్,మదర్,బాబా, పకీర్,బాబా,మైబు,అఫ్సర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ కెనాల్ ద్వారా లింగం గుంట చెరువులోకి రెండు రోజుల్లో చేరునున్న సాగు నీరు

**- గోదావరి జలాలను స్వాగతించిన**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 20 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం అన్నారు. ఒక రెండు రోజులు సమయం తీసుకున్న కూడా చివరి ఆయకట్టవరకూ నీరు అందిస్తుంది అన్నారు.పట్టణంలోని లింగం కుంట చెరువు ఈ రెండు మూడు రోజుల్లోనే నింపుతామనీ, రైతులెవరు అధైర్య పడవద్దు అన్నారు.రైతుల కోసం దాదాపుగా పంట రుణమాఫీకి 23 వేల కోట్లకు పైగా ఖర్చుపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా, రైతులకు ఉపయోగపడే పనిముట్లలో సబ్సిడీ అందించే విషయంలో కాంగ్రెస్ ప్రజా రైతు ప్రభుత్వంమే ఎక్కడ కూడా తలొగ్గలేదు రాజీ పడలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు ఓరగంటి తిరుపతి, మట్ట రమణ రెడ్డి ,వార్డు మెంబర్ రంజాన్ నరేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, సీనియర్ నాయకులు ముద్దం రాజు, బద్దిపడిగా అనిల్ రెడ్డి, మిడిదొడ్డి భాను, కనమేని శ్రీనివాస్ ,బండారి సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు

మేకార్తి దినపత్రిక,

అందోల్ నియోజకవర్గం అల్లదుర్గ్ పరిధి లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శివానోళ్ల కిష్టయ్య గారి నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అల్లాదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు,చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారి



నేతృత్వం లోని ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది గౌరవనీయులు దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో "ఇందిరమ్మ ఇళ్లు" పథకాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది- ఇందిరమ్మ రాజ్య పాలన ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు,అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం. గతంలో ఇందిరా గాంధీ గారు పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో, నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున 5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుంది అని శేషారెడ్డి గారు కొనిఅడారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుభాష్ రావ్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర్మ మహేష్ , షోషల్ మీడియా జైపాల్,కొంక శ్రీశైలం,బేతయ్య,పాల్గొన్నారు

# బొప్పనపల్లి హనుమాన్ మందిరంలో వైభవంగా పరాభావ నామ సంవత్సర ఉగాది వేడుకలు

మేకార్తి దినపత్రిక,

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని బొప్పనపల్లి గ్రామంలో ఉగాది పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం రాత్రి గ్రామ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులందరూ కలిసి నూతన తెలుగు సంవత్సరాదిని ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో హనుమంతుడికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు ఈ ఏడాది రాశి ఫలాలు, వర్షాపాతం, మరియు దేశ కాల పరిస్థితులను వివరిస్తూ పంచాంగ శ్రవణం చేశారు. కొత్త సంవత్సరంలో గ్రామానికి చేకూరే శుభాల గురించి తెలుసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపారు. ఉగాది పండుగ ప్రత్యేకత అయిన షడ్రుచుల పచ్చడిని శాస్త్రోక్తంగా తయారు చేసి, స్వామివారికి నివేదించిన అనంతరం గ్రామస్తులందరికీ పంపిణీ చేశారు. జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఈ పచ్చడి ప్రసాదం ద్వారా



చాటిచెప్పారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు ప్రముఖులు చురుగ్గా పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సర్పంచ్: అమృత్ ఉప సర్పంచ్: రాములు మాచే సర్పంచ్ బాలయ్య వార్డు మెంబర్ శిరోమణి గ్రామస్తులు మాలిపట్లోల శ్రీకాంత్ రెడ్డి, దిగంబర్ రెడ్డి, కిష్టారెడ్డి, శేఖర్ రెడ్డి, గొల్ల సిద్ధప్ప మనయ్య లక్సయ్య సంగన్న తదితరులు పాల్గొన్నారు.?గ్రామమంతా ఉగాది పండుగ పూట భక్తి కీర్తనలతో, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గ్రామస్తులందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకను ముగించారు.

# మున్నూరు కాపు నూతన కమిటీ మొదటి సమావేశం

**- మండల అధ్యక్షుడు బొప్ప నర్సయ్య**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 20 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరియు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు బీసీ జనాభాలో అధిక శాతం ఉన్నప్పటికీ చైతన్యంలో కొంచం వెనుకబడి ఉన్నామని,అందరూ ఐక్యంగా ఉండి కలిసికట్టుగా ముందుకు సాగాలని అలాగే జిల్లాలోని అన్ని మండలాల్లో ఎవ్వరికీ ఏ స్థాయిలో అవసరం ఉన్న తాము అందరికీ అందుబాటులో ఉండి, మున్నూరు కాపుల ఐక్యతకు, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.మండల అధ్యక్షులు బొప్ప నర్సయ్య మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ... మండలంలోని మున్నూరు కాపులకు ఏ అవసరం ఉన్న అందుబాటు ఉండి తనస్థాయిలో కాపుల అభివృద్ధికి, సంక్షేమానికి తన వంతు తోడ్పాటును అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెంగని రాజు, మెంగని మనోహర్,ల్, శీలం స్వామి, చెక్కపెల్లి రాజు, కుక్కల దేవేందర్, తోట ధర్మేందర్, మెంగని శ్రీనివాస్, ఆది లక్ష్మణ్, బొప్ప శ్రీధర్, శ్రీనివాస్, బొప్ప విష్ణు, శీలం సుధాకర్, రాజు, సురేష్, రాములు, వెంకటయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల బీభత్సం: సిద్దాపూర్‌లో కుప్పకూలిన జొన్న చేను.. కన్నీరు మున్నీరవుతున్న రైతు రాములు

మేకార్తి దినపత్రిక,

ఝరాసంగం మండలం లో సిద్ధాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా వాతావరణంలో సంభవించిన మార్పుల వల్ల కురిసిన అకాల వర్షాలు, గాలివానలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. సిద్ధాపూర్ గ్రామంలోని రైతులు సాగు చేసిన జొన్న పంటలు చేతికి వచ్చే తరుణంలో ప్రకృతి ప్రకోపానికి గురవ్వడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.?ముఖ్యంగా సిద్ధాపూర్ గ్రామానికి చెందిన రైతు రాములు తన పొలంలో ఎంతో కష్టపడి జొన్న పంటను



సాగు చేశారు. పంట బాగా పండి, మరికొద్ది రోజుల్లో కోతకు వస్తుందనుకుంటున్న తరుణంలో కురిసిన భారీ వర్షానికి జొన్న చేను పూర్తిగా నేలకొరిగింది. విత్తనాలు, ఎరువులు, మరియు కూలీల కోసం రాములు వేల రూపాయలు అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు పంట మొత్తం నీటిపాలవ్వడంతో అసలు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గాలివాన ధాటికి గింజ నల్లబడటం లేదా మొలకలు వచ్చే ప్రమాదం ఉండటంతో మార్కెట్‌లో ఈ పంటకు సరైన ధర లభించదని రైతు వాపోతున్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన రాములు వంటి సామాన్య రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన జొన్న చేనును పరిశీలించాలని. పంట నష్టం అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు."ఏడాది పొడవునా కష్టపడి సాగు చేసిన పంట, చేతికి వచ్చే సమయంలో ఇలా కళ్లముందే నేలపాలవ్వడం గుండెను కలచివేస్తోంది" అని రైతు రాములు కన్నీటి పర్యంతమయ్యారు.

# తెలంగాణ బడ్జెట్ కేటాయింపులు ఇలా

మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి

వైద్యారోగ్యశాఖ-రూ. 13,679 కోట్లు రాజీవ్ యువవికాసం-రూ. 6000 కోట్లు -ూజ అభివృద్ధి-రూ. 11784 కోట్లు -ూ అభివృద్ధి-రూ. 7937 కోట్లు - మైనారిటీ సంక్షేమం-రూ.3769 కోట్లు ఇరిగేషన్ రూ.22615 కోట్లు మున్సిపల్ -రూ. 17907 కోట్లు - గృహ నిర్మాణం-రూ.7430 కోట్లు ఐటీ- రూ.875 కోట్లు చేనేత-రూ.258 కోట్లు -పరిశ్రమలు-రూ. 3490 కోట్లు -పంచాయతీ రాజ్-రూ.33688 కోట్లు



# విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**- బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్**

మేకార్తి దినపత్రిక,

రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ గౌడ్ విమర్శించారు. గత నాలుగు



సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 7,600 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ఈ పరిస్థితి కారణంగా ప్రైవేట్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో అయినా విద్యారంగానికి తగిన నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ అరకొర కేటాయింపులతో మరోసారి నిరాశపరిచిందని విమర్శించారు.విద్యాశాఖలో నిధుల కొరత కారణంగా ఫీజు బకాయిలు పెరిగిపోవడంతో పాటు, శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలు సైతం చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 18,000వేల రూపాయలు వేతనం ఇవ్వాలి,

# : సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

మేకార్తి దినపత్రిక,
సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్మికులు రోజు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు వారి పరిస్థితి ఏ విధంగా ఉందో చూడండి ఎంతటి కష్టమైనా ఎంత ప్రమాదమై న ఆ కార్మికులు డ్రైనేజీలో ఇరుక్కుపోయిన చెత్త గాని చనిపోయిన కుక్కలు గాని పిల్లులు ఇతర జంతువులు ఎటువంటి దుర్వాసన వచ్చిన కానీ తట్టుకొని ఆ డ్రైనేజీలు క్లీనింగ్ చేస్తున్న పంచాయతీ కార్మికులు పాములు తేళ్లు కాటేస్తే ఏంటి కార్మికుల పరిస్థితి వారి పేరు మీద ఎటువంటి బీమా ఇన్సూరెన్స్ లేవు వారి కుటుంబం బజరంగ్ పట్టుమే కదా కానీ వారి వేతనం ఎంత తెలుసా కేవలం రోజుకి 350 బయట పనికి పోయిన కార్మికులకి 800 నుండి 700 రూపాయలు రోజు వారి కూలి ఇస్తున్నారు పంచాయతీ కార్మికులకు వారికి ఏదైనా రోగాలు వస్తే ఆస్పత్రికి సరిపోవు ఇంత దారుణమైన పరిస్థితి సారపాక మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు 18 వేల రూపాయలు ఇస్తామని ఆనాడు సమ్మె చేస్తుంటే వారి దగ్గరకు వచ్చి హామీ



ఇచ్చారు కానీ అధికారం లోకి వచ్చాక వారి ఊసే లేదు రెండు సంవత్సరాలు దాటింది ఎటువంటి పురోగతి పంచాయతీ కార్మికుల కు లేదు వారి కష్టాలు చూడండి ఎంత దారుణంగా ఉందో కార్మికులకు కనీసానికి 18000 ఇవ్వాలని చట్టం ఉంది కానీ దాని ఉల్లంఘిస్తూ రోజుకి 350 కూలి ఇస్తున్నారు వారికి ఎటువంటి ఇన్సూరెన్స్ లేదు ఈ ఎస్ఐ లేదు బీమా భద్రత లేదు వారి రెక్కలు ముక్కలు చేసి పనిచేసే లాస్ట్ కి అనారోగ్యానికి గురైతే ఇంట్లో పండుకోవాల్సిందే కార్మికులకు క్యాన్సర్ వచ్చి చాలామంది చనిపోయారు పంచాయతీ కార్మికులు ఇలాంటి పరిస్థితులలో కనీసం వేతనం ఐటిసి పిఎస్పీడీ నుంచి వస్తున్న నిధులు నుండి వారికి కేటాయించాలి నెలకి 18000 రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు

# అసెంబ్లీలోనే పీఆర్సీ ప్రకటన చేయాలి

**- తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ**

మేకార్తి దినపత్రిక,
ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన వేతన సవరణ (పీఆర్సీ)ను జాప్యం చేయకుండా తక్షణమే ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ కోరారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,



ఎనిమిదేళ్లు గడిచినా పీఆర్సీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళనకరమన్నారు. మరోవైపు ఆరోగ్య కార్డుల అమలుపై మాత్రం వేగంగా ముందుకు సాగడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా పీఆర్సీ విషయంలో ఆలస్యం చేస్తోందని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇప్పటికే 32 నెలలుగా పెండింగ్ ఉండడంతో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి సంఘాలతో చర్చించి, 42 శాతం ఫిట్‌మెంట్‌తో 2023 జూలై 1 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా హామీల అమలు విషయంలో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. 2024 మార్చి నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలు చెల్లించడం, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం, డీఏ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఆరోగ్య కార్డుల ద్వారా నగదు రహిత వైద్యం అందించే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఉద్యోగులు, పెన్షనర్లపై చందా భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అమ్రాబాద్ మండల కేంద్రంలో గంజాయి క్రయవిక్రయాలు చేస్తున్న ముఠా అరెస్ట్

**- 6 పై కేసు నమోదు పరారీలో ఉన్న నోముల అభి గౌడ్**

మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న పోలీసులు రైడింగ్ చేసి గంజాయి కొనుగోలు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ శంకర్ నాయక్ ఆదేశాలతో వారిపై కేసు



నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై హనుమంత్ రెడ్డి తెలిపారు. అమ్రాబాద్ మండల కేంద్రానికి చెందిన నోముల అభి గౌడ్ హైదరాబాద్ నుండి గంజాయి ప్యాకెట్లను కొనుగోలు చేసి అక్రమంగా కొంతమంది యువకులకు అమ్మకాలు చేస్తున్నాడని తెలిపారు. అమ్రాబాద్ మండలంలోని సయ్యద్, లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కోర్ర విక్రమ్, కోర్ర శ్రీకాంత్, కోర్ర పవన్ విధంగా మాధవానిపల్లి కి చెందిన చంద్రకంటి అనిల్ లకు నోముల అభి గౌడ్ గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా ఉన్నటువంటి వారికి అధిక ధరలకు అమ్ముతున్నాడు. ఆరు మందిపై కేసు నమోదు చేశామని అందులో నోముల అభి గౌడ్ పరారయ్యాడని మిగతా ఐదుగురిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ హనుమంత్ రెడ్డి తెలిపారు. ప్రధాన నిందితుడు నోముల అభి గౌడ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మత్తు పదార్థాలు అమ్మకాలు మరియు కొనుగోలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# సేంద్రియ పద్ధతులతోనే నాణ్యమైన దిగుబడులు

**- వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక అవసరం**
**- జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి**

మేకార్తి దినపత్రిక,
కొత్తపల్లి మండలంలోని రైతు వేదికలో ఆత్మ పథకం ఆధ్వర్యంలో రైతులకు సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నూతన వరి రకాల ఎంపిక, ఆధునిక సాగు పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన వరి రకాల లక్షణాలు, అధిక దిగుబడి సాధించే పద్ధతులు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపికపై వివరించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడటం, ఖర్చులు తగ్గడం, నాణ్యమైన దిగుబడులు పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మధుకర్, రజినీకాంత్ పంటల



నిర్వహణ, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువులు, బయో ఫర్టిలైజర్లు, వ్యాధి నివారణ చర్యలపై సవివరంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులను అవలంబిస్తే పంటల నాణ్యత పెరిగి మార్కెట్‌లో మెరుగైన ధరలు పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాలు, పథకాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ వాలంటీర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సాంకేతికతలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ పొందారు.

# కాట్రపల్లి సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన నియామకం

మేకార్తి దినపత్రిక,
హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో శుక్రవారం నూతన దేవాలయ కమిటీని నియమించారు. గౌరవాధ్యక్షుడిగా పెరుమాండ్ల హైమా బిక్షపతి, కమిటీ చైర్మన్‌గా చిలుకమారి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ముత్తోజు సాంబశివాచారి, కోశాధికారిగా బాణాల కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా వంగ రాములు, సంగాల రాజ్, రావుల రాజేష్, తోగరు శివకృష్ణ, అల్లి జగదీష్, తాడూరి శ్రీనివాస్, ఎదులపురం రాజు, తోగరు మోహన్, నిమ్మల కుమారస్వామి, వేల్పుల అశోక్, బాణాల పెద్దులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అల్లి సత్యరాజం, ప్రవీణ్ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ ఏడాది పాడి పంటలు, పశుసంవర్ధక రంగం అభివృద్ధి చెందుతాయని, వర్షాలు ఆలస్యమైనా మంచి కాలం ఉంటుందని తెలిపారు. రాశుల ఆధారంగా వ్యక్తిగత ఫలితాలను కూడా వివరించారు. పంచాంగం వివరించిన అల్లి సత్యరాజంను సర్పంచ్ హైమా బిక్షపతి సన్మానించారు. నూతన చైర్మన్ చిలుకమారి శ్రీనివాస్‌ను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగదారి బిక్షపతి, ఉపసర్పంచ్ నిమ్మల రాజకుమార్, నిమ్మల కుమారస్వామి, వార్డు సభ్యుడు కొమటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వంకేశ్వరం గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో గంజాయి సాగు

**- గంజాయి సాగు చేసే వారికి కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరిక**

మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం వంకేశ్వరం గ్రామ శివారులో గంజాయి సాగు జోరుగా సాగుతుందని సమాచారం అందడంతో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ



రైతు తన వ్యవసాయ పొలంలో గంజాయి సాగు చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం వంకేశ్వరం గ్రామానికి చెందిన నేనావత్ సెల్లి, తిరుపతయ్య దంపతులు తమ వ్యవసాయ పొలంలో మొక్కజొన్న సాగు చేస్తూ అందులో భాగంగా గంజాయి మొక్కలను కూడా సాగు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఆ వ్యవసాయ పొలంలో మొత్తం 16 గంజాయి మొక్కలు అదేవిధంగా 1.8 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సెల్లి, తిరుపతయ్య పై కేసు నమోదు చేసి వైద్య పరీక్ష అనంతరం కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. అక్రమంగా గంజాయి సాగు చేసే వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

# నవోదయ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో నవోదయ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటీవల వెలువడిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సన్మానించారు. అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టుదలతో విద్యార్థులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ చైర్మన్ ఎడమ హోలరాజు యాదవ్, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

**- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై తన స్వహస్తాలతో ముస్లిం సోదరీమణులకు తోఫా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ రంజాన్ పండుగ శాంతి, సహనం మరియు సహోదర భావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొల్పాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అదేవిధంగా ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎకో పార్క్ నిర్మాణం కోసం నిధులు కేటాయించామని కోరిన ఎమ్మెల్యే జారె

మేకార్తి దినపత్రిక,



హైదరాబాద్ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి, సాంకేతిక శాఖల మంత్రి, కొండా సురేఖ,ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణవారి చాంబర్ నందు కలసి నూతన మున్సిపాలిటీగా ఏర్పడ్డ నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో ఎకో పార్కు నిర్మాణం కొరకు తగినన్ని నిధులు కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేశారు..

## మద్దిమడుగు రేంజ్ పరిధిలో మేకల కాపరి పై ఎలుగుబంటి దాడి

– ఆదివాసి పెంటకు చెందిన ప్రశాంత్ కి తీవ్ర గాయాలు



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ప్రజల మండలం పెట్రాల్ చేను గ్రామానికి చెందిన చిగుళ్ల ప్రశాంత్ పై మద్దిమడుగు రేంజ్ పరిధిలో ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం ప్రశాంత్ మేకలను మేత కోసం అడవి ప్రాంతంలోకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి కుంకుడు కాయలు స్వీకరిస్తుండగా అడవి ప్రాంతంలో పిల్లలతో ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా ప్రశాంత్ పై దాడి చేసింది. ఈ ప్రమాదంలో అతని కుడి చేతికి బలమైన గాయాలైనట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రశాంత్ తో పాటు ఉన్నటువంటి మరో ఇద్దరు పెద్ద కేకలు వేయడంతో ఎలుగుబంటి ప్రశాంత్ ను వదిలి వెళ్ళిందని తెలిపారు. 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ప్రశాంత్ కు ప్రథమ చికిత్స అందించి ఆ తర్వాత అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కి వెళ్లాలని వైద్యులు చెప్పడంతో ఆర్డిటి సంస్థ సహకారంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను విడుదల చేసిన గ్రామస్తులు

జిల్లాస్థాయి లో మహిళలకు కోలాటం పోటీలు,పురుషులకు భజన పోటీల నిర్వహణ



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని శ్రీ సీతారామాంజనేయ దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులు విడుదల చేశారు. ఈనెల 27వ తేదీ రోజు శ్రీరామనవమి సందర్భంగా మాచారం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ ఆలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం జరుగు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అశేషజన సందోహంలో జరుగుతుంది. కావున నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రీరామనవమి సందర్భంగా మహిళల కోసం జిల్లా స్థాయి కోలాటం పోటీలు అలాగే పురుషుల కోసం అడుగుల భజన పోటీలు నిర్వహించబడునున్నాయి. కావున అధిక సంఖ్యలో కోలాటం బృందాలు, భజన బృందాలు జిల్లా స్థాయి నుండి పాల్గొని నగదు బహుమతిని అందుకోగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మహోత్సవంలో పాల్గొన్న బాణాల గ్రామ సర్పంచ్

రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ బల్మూరు మండలం బాణాల గ్రామంలో డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈరోజు నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న నాగటి సురేష్ ఇల్లును బాణాల గ్రామ సర్పంచ్ మూడవత్ దేశ్య నాయక్ గారు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రెండో విడత ఇంకా కొన్ని రోజులలో రాబోతుందని తెలిపారు. అలాగే పేదవారి గృహ నిర్మాణ కోరిక నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

– మహిళా సిబ్బందికి చీరల పంపిణీ

మేకార్తి దినపత్రిక, అపర భద్రాద్రిగా పేరుపొందిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు మహిళా సిబ్బందికి ఆయన స్వంత నిధులతో కొనుగోలు చేసిన చీరలను అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఆలయ సిబ్బందికి చిన్న కానుకగా చీరలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, నారాయణ రెడ్డి మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

– డీసీసీ అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




మేకార్తి దినపత్రిక,
సెయింట్ తెరెసాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో "అకాడెమిక్ ఎక్సెలెన్స్ అవార్డు" ప్రదానోత్సవ కార్యక్రమంలో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆత్మకూరు విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ తెరెసాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 2025–2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏర్పాటు చేసిన "అకాడెమిక్ ఎక్సెలెన్స్ అవార్డు" ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ సర్ జయిాస్ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఇనగాల,ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వయంగా అవార్డులు, ప్రైజులు అందజేసి,పిల్లలను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల ప్రాక్టీస్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 'క్రికెట్ లాంజ్'ను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పిస్తున్న యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, క్రమశిక్షణ విద్యార్థి జీవితంలో కీలకమని, పాఠశాల దశ నుండే విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, నాయకత్వ లక్షణాలను, క్రమశిక్షణను అలవర్చుకుని దేశానికి గర్వకారణంగా ఎదగాలి అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ గ్యాస్ ఏజెన్సీలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మార్వో

– బ్లాక్ లో సిలిండర్ అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని గ్యాస్ ఏజెన్సీ లపై రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ఇండియన్ గ్యాస్ శివ ఏజెన్సీలో రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టి గోదాంలో ఉన్న స్టాక్ లెక్కపెట్టిన అధికారులు డొమెస్టిక్ సిలిండర్లు బ్లాక్ లో అమ్మినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాములు మాట్లాడుతూ హోటల్స్ మరియు రెస్టారెంట్లలో ఉన్న లెక్కకు మించిన సిలిండర్లను సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్-స్పెక్టర్ కృష్ణ మరియు జిపిఓ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీ5 ఉగాది పంచాంగం ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

స్థానిక నాయకులు మరియు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక,



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ వార్తా సంస్థ టీవీ5 ఆధ్వర్యంలో రూపొందించిన ఉగాది పంచాంగం పుస్తకాన్ని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలలో పంచాంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రజలకు రాశి ఫలాలు, తిథి, నక్షత్రాల సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మంత్రాల లాలు యాదవ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చారకొండ బాలకృష్ణ మరియు జర్నలిస్ట్ మంత్రాల శ్రీనివాస్, ప్రముఖులు పాల్గొని అచ్చంపేట నియోజకవర్గం ప్రజానీకానికి మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పాత్రికేయులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా చలమాల వర్ధంతి

మేకార్తి దినపత్రిక,
పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర్ లో చలమల గంగాధర్ వర్ధంతి శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా గంగాధర్ స్థూపం వద్ద సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి జెండాని ఆవిష్కరించి నివాళు లర్పించారు గంగాధర్ చిత్రపటానికి వీఎం బంజర సర్పంచ్ భూక్య ప్రసాద్ పూలమాల వేశారు మండల కార్యదర్శి గాయం తిరపతి రావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో శీలం మాట్లాడుతూ పేదలకు ఇస్తున్న పథకాలపై మరిన్ని రాయితీలు ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతర పోరాటం చేయడం ద్వారానే ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టం వంటి ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతం చేయగలిగామన్నారు సాధించిన హక్కులను నేడు కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుందని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మేధావులు ప్రజాసంఘాలు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు వి ఎం బంజర్ ఉపసర్పంచ్ తాళ్లూరు రవి నాయకులు చిట్టి మోదుల కృష్ణయ్య చెమట విశ్వనాథం కండే సత్యం మిట్టపల్లినాగమణి చలమాల నరసింహారావు మేకల బాజీ కలకోట వెంకటేశ్వర్లు వడ్డేపల్లి రవీంద్ర దండే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## గోదావరిలో విషాదం.. 5 మంది బీటెక్ విద్యార్థులు గల్లంతు

మేకార్తి దినపత్రిక,



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిధిలో గోదావరి నదిలో జరిగిన విషాద ఘటనలో ఐదుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతయ్యారు. ఉగాది సెలవుల సందర్భంగా స్నేహితులతో కలిసి వచ్చిన వీరు నదిలో స్నానాలకు దిగగా ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. అమరావతి లోని ఎస్ఆర్ఎంటీ, కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, భద్రాచలం ప్రాంతానికి చెందిన తమ మిత్రులు అభిరామ్, శ్రీకర్‌లతో కలిసి ఎటపాక మండలం లోని పురుషోత్తమపట్నం గ్రామ శివారులో ఉన్న కొల్లిగూడెం ఇసుక ర్యాంప్ సమీపంలోని గోదావరి నది లోకి దిగారు. ఫోటోలు తీసుకుంటూ ఉండగా ఏడుగురు యువకులు అకస్మాత్తుగా ప్రవాహంలో కొట్టుకుపోయారు. వీరిలో ఇద్దరు ఈత రావడంతో ఒడ్డుకు చేరుకోగా, మిగిలిన ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారిని అభిరామ్, శ్రీకర్, తేజ, సతీష్, నవదీప్‌లుగా గుర్తించారు. ఇందులో అభిరామ్, శ్రీకర్ భద్రాచలం ప్రాంతానికి చెందినవారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. ప్రత్యేక రిస్క్యూ బృందం కూడా మృతదేహాల కోసం గాలిస్తోంది.

## బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి??

– జే.బీ.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

మేకార్తి దినపత్రిక,



కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులను బడ్జెట్ లో కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని, ఈ అరకొర నిధులు ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవని విమర్శించారు. 3,24,234 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 13679 కోట్లను మాత్రమే కేటాయించి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని, జాబ్ క్యాలెండర్ పై ప్రస్తావించలేదని, ఆరు గ్యారంటీ ల అమలు పై బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని, ఉద్యోగాలకు సంబంధించిన పీఆర్సీ పై ప్రకటన లేకపోవడం దారుణమన్నారు. రాజీవ్ యువ వికాసానికి పోయిన బడ్జెట్ లో 6 వేల కోట్లు కేటాయించి 6 పైసలు కూడా ఖర్చు చేయలేదని దెప్పిపొడిచారు. ఈ బడ్జెట్ అంకెల గారడి తప్ప సామాన్య, పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com